## బిజెపి నాయకుల అత్యుత్సాహం

**- సైగలతో ష్... గప్ చుప్ అన్న ఈటల**

**- సీఎం అంటూ కార్యకర్తల నినాదాలు.. షాక్ అయిన నాయకులు**

**షాద్‌నగర్, జూలై 27, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఎన్నికల కమిటీ ఛైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ గురువారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్ట ణంలో కిసాన్ కేంద్రాలను జాతికి అందజేసే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రసంగాన్ని ఆన్‌లైన్‌లో వీక్షించే కార్యక్రమానికి హాజర య్యారు. ఈ సందర్భంగా స్థానిక కార్యకర్తలు ఈటల రాజేందర్‌కు ఘన స్వాగతం పలుకుతూ ప్రధాన మంత్రి నాయకత్వాన్ని, బీజేపీకి అనుకూలంగా నినాదాలు చేశారు. అందులో భాగంగా ఈటల రాజేం దర్‌ను సీఎం అం టూ నినాదాలు చేశారు. దీంతో వెంటనే ఈటల రాజేందర్ ఆ కార్యకర్తలను చూస్తు ష్...గప్ చుప్ అంటూ సైగలు చేసి వారిని ఆ నినాదాలు చేయొద్దని వారించారు. దీంతో ఒక్కసారిగా నాయ కులు, తదితరులు షాక్ అయ్యే సంఘటన షాద్‌నగర్‌లో చోటు చేసుకుంది.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## అనారోగ్యంతో గురుకుల విద్యార్థిని మృతి

**వికారాబాద్,జులై 27, ప్రభాతవార్త:** అనారోగ్యంతో గురుకుల కళాశాల విద్యార్థిని మృతి చెందిన సంఘ టన వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. మృతురాలు కుటుంబ సభ్యులు తెలి పిన వివరాలిలాల ఉన్నాయి. పూడూరు మండలం బాకాపూర్ గ్రామానికి చెందిన నందిని(16) వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తగడి సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతోంది. గురువారం తెల్లవారుజాము నుంచి నందిని చాతినొప్పితో బాధపడుతుంది. ఈ విషయం బాధితురాలు తోటి విద్యార్థినిలతో కలిసి అక్కడ ఉండే అధ్యాపకులకు తెలియజేసింది. అక్కడే ఉన్న వైద్య సిబ్బంది ప్రాథమిక చికిత్స చేసినప్పటికీ విద్యార్థిని నందిని పరిస్థితి విషమించింది. ఈ విష యం తెలుసుకున్న కళాశాల ప్రిన్సిపల్ వికారాబాద్ ప్రభుత్వాసుపత్రికి నందిని ని చికిత్స నిమిత్తం తరలిం చారు. అప్పటికే నందిని మృతి చెందినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. మృతురాలు కుటుంబ సభ్యులు నందిని మృతిపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కళాశాల అధ్యాపకులు సకాలంలో స్పంధించి ఉంటే నం దిని మృతిచెంది ఉండేది కాదని మృతురాలు కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. కళాశాల ప్రిన్సిపల్ అప ర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ టంగుటూరి శ్రీను తెలిపారు.

## సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలి : కలెక్టర్



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లాప్రతినిధి :** శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి అందులోని నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ,అధికారులను ఆదేశించారు.జిల్లాలో భారీగా కురుస్తు న్న వర్షాల నేపథ్యంలో గురువారం వికారాబాద్ జిల్లా పరిసర ప్రాంతాలైన గొట్టిముక్కల,దన్నారం ప్రాంతా ల్లోని వాగులు,బ్రిడ్జిలతో పాటు మున్సిపల్ పరిధిలో ని రాజీవ్ స్వగృహ,రాజీవ్ గృహకల్ప నివాస ప్రాం తాలకు జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిస్థితులను పరిశీలించారు.జిల్లా కలెక్టర్‌తో పాటు ఆర్డీవో విజయ కుమారి,తహసీల్దార్ రాజేందర్ రెడ్డి, ఎంపిడివో సత్తయ్య,మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్,గొట్టిముక్కుల సర్పంచ్ వెంకటయ్య, ఎంపిటిసి గోపాల్‌లు ఉన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... .జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలకు ఎలాం టి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించా రు.ప్రజలను ,పశుసంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని దానికి తగ్గట్టుగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. శిథిలా వస్థలో ఉన్న ఇండ్లఓ నివాసముంటున్న ప్రజలకు భారీ వర్షాల వల్ల జరిగే నష్టాలు, విద్యుత్ స్తంబాల వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించాలని అధికారు లకు సూచించారు.భారీగా కురుసునతన్న వర్షాల వల్ల ఉప్పొంగుతున్న వరద ప్రవాహాన్ని పరిశీలించి,వాగుల వద్ద ప్రమాదాలను నివారిం చేం దుకు భారికేడ్స్ ఏర్పాట్లకై చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలోని చెరువుల, వాగు లు,ప్రమాదం ఉన్నట్లయితే ప్రజల నివాస ప్రాంతాల్లో నీరు నిల్వకుండా ఎప్ప టికప్పుడు పర్యవేక్షించి చర్యలు చేపట్టాలన్నారు.

## జలదిగ్బంధంలో మజీద్‌పూర్ కాలనీలు

**-పట్టించుకోని అధికారులు, గ్రామపాలకవర్గం**





మజీద్‌పూర్‌లో భారీ వర్షాలతో ఆముదాల కుంట తెగటంతో బాలాజీహోమ్స్, ధ్యానప్రస్థ కాలనీలు జలదిగ్బంధంలో ఉన్న దృశ్యం

**శామీర్‌పేట, జూలై 27, ప్రభాతవార్త**

భారీ వర్షాలతో మజీద్‌పూర్‌లోని బాలాజీహోమ్స్, ధ్యానప్రస్థ కాలనీలు జలది గ్బంధంలోకి వెళ్లాయి. గురువారం శామీర్‌పేట మండలంలోని మజీద్‌పూర్‌లోని బాలాజీ హోమ్స్,ధ్యానప్రస్థ కాలనీలలోకి ఆముదాల కుంట తెగటంతో భారీ ఎత్తున వరద నీరు కాలనీల్లోకి చేరి ఆ కాలనీలను జలదిగ్బంధంలోకి వెళ్లా యి. మజీద్‌పూర్‌కు పై భాగాన ఉన్న వ్యవసాయభూములు, కుంటలు ఉండ టంతో వరుసగా కురుస్తున్న వర్షాలతో జలమయంగ మారాయి. అయితే మజీద్‌పూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గంకు, సర్పంచుకు, మండల అధికా రులకు, జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందన లేకుండ పోయిం దని ఆ కాలనీవాసులు పేర్కొన్నారు. గ్రామ సర్పంచు మోహన్‌రెడ్డి, పాలకవ ర్గం ఏకపక్షం నిర్ణతయాలతోనే కాలనీలు ప్రతిసారి వర్షాలు కురిన సమయం లో ముంపుకు గురవుతున్నాయని ఆ కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆ రెండు కాలనీలలో నీటిని మళ్లించటానికి ఎట్టకేలకు గ్రామపంచా యతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి స్పందించి అక్కడే ఉండి చర్యలు చేపట్టారు. అయితే ప్రతి సారి వర్షాలు కురిసినపుడు ఇబ్బందికరంగ మారిందని గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏకపక్ష నిర్ణయాలు ప్రజలకు ఇబ్బందికరంగ మారా యని పలువురు వాపోతున్నారు. ఈ కాలనీలకు శాశ్వత పరిష్కారంకు చర్య లు తీసుకోవాలని ఆ కాలనీవాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## వేధిస్తున్న ప్రభుత్వ భవనాల కొరత

## -పాలకుల వైఫల్యమా... ప్రజల శాపమా?



అడుగడుగున అవాంతరాలు ఎదుర్కుంటూ ఆగిపోయిన కాలేజి భవనం

**ఆమగనల్లు, జూలై27, ప్రభాతవార్త:**

ఆమగనల్లు మండల పూర్వవైభవానికి బాటలు పడుతున్న తరు ణంలో భవనాల కొరత వేధిస్తున్నది. నాల్గు మండలాలకు ము ఖ్య పట్టణంగా పేరుగాంచిన ఆమనగల్లు మండల కేంద్రంలో ప్రభుత్వం డివిజన్ కార్యాలయాలను మంజూరు చేస్తున్నది. గత ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే సమక్షంలో ము ఖ్యమంత్రి హామీల వర్షం కురిపించారు. దీంతో హామీల మేరకు ఆమనగల్లు పట్టణంలో ఒక్కొక్కటిగా డివిజన్ కార్యాల యాలు, ఉన్నత విద్యా సంస్థలను మంజూరు చేస్తూ ప్రభు త్వం జీవోలు విడుదల చేస్తున్నది. ఇప్పటికే ఢిగ్రీ కళాశాల, పాలి టెక్నిక్ కళాశాల, వ్యవసాయశాఖ డివిజన్ కార్యాలయాలు మంజూ రయ్యాయి. త్వరలోనే పోలీస్‌శాఖ ఏసిపి కార్యాలయం ఏర్పాటుకు చర్యలు వేగవంతంగా ముందుకు సాగుతున్నాయి. దీంతోపాటు ఆమ నగల్లు ప్రభుత్వ ఆసుపత్రి స్థాయిపెంపు, ఆర్డీఓ కార్యాలయాలు త్వరలోనే ఏర్పాటు అవుతాయని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ హామీ ఇస్తూ, ఆమేరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. దీంతో కార్యాల యాల ఏర్పాటుకు ప్రభుత్వ భవనాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. స్థల వివాదంతో మూడు అడుగులు ముందుకు, ఆరు అడుగులు వెనక్కి అన్న ఛందంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల సొంత భవనం కొనసాగు తుండగా, ప్రస్తుతం ఆ కళాశాల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవర ణలో అరకొర వసతుల మధ్య సాగుతున్నాయి. ఈవిద్యా సంవత్సరం నుండే ఢిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు మం జూరు కావడాన్ని స్వాగతిస్తున్న వి ద్యార్థులు మరి భవనాలు ఎలా అనే ప్రశ్న ఉత్పన్నం అవుతు న్నది. ఏడీఏ కార్యాలయం సైతం అనువైన భవన కొరత ఎదుర్కొంటుంది. గతంలో వ్యవసాయశాఖ కార్యాలయంలోనే సర్ది చేసుకుని ఒక్క గదిలో కార్యాలయాన్ని నెట్టుకొ చ్చారు. కార్యాలయ సిబ్బం ది ఒకే గదిలో ఉంటూ విధు లు నిర్వర్తించేవారు. అలాగే ఆమనగల్లు మండలానికీ మంజూరైన గురుకుల పాఠశాల భవన కొరతతో 65 కి. లో మీటర్ల సుదూరంలోని షాబాద్ పట్టణంలో కొనసాగుతున్న విషయం అందరికి తెలిసిందే. పేరు ఆమనగల్లు, నిర్వాహణ షాబాద్‌లో అయ్యే సరికి ప్రవేశ పరీక్ష సమయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఎంతో గందర గోళానికి గురైన సంధర్భాలు ఉన్నాయి. శిథిలావస్తుకు చేరిన బీసీ వసతి గృహం భవన కొరతతో ఎత్తివేసిన విషయం పాఠకులకు విధితమే. దీంతో వసతి సౌకర్యం లేక వెనుకబడిన వర్గాల పేద విద్యార్థులు పూర్తిగా వసతి కరువై చదువులకు ఆటంకం ఏర్పడుతుంది. ప్రస్తుతం కోర్టు నిర్వహణ సైతం మండల పరిషత్ కార్యాలయంకు చెందిన భవనంలో కొనసాగు తుంది. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వసుపత్రి పిహెచ్‌సి నుండి జాతీయ వైద్య విధాన పరిషత్‌లో విలీనం చేస్తూ 30పడకల ఆసుపత్రిగా స్థాయి పెరిగిం ది. ఆసుపత్రి ప్రస్తుత భవనం శిథిలావస్తుకు చేరడంతో అదీ కూల్చేవేసే దుస్థితిని ఎదుర్కుంటున్నది. ఎక్సైజ్‌శాఖ కార్యాలయంకు సొంత భవనం లేకపోవడంతో చీటికి మాటికి స్థాన చలనం జరుగుతుంది. కార్యాలయం ఎప్పుడు ఎక్కడ ఉంటుందో తెలియని పరిస్థితులు ఎదుర్కుంటున్నారు. అలాగే పోలీస్‌శాఖ ఏసీపీ కార్యాలయం, ఆర్డీఏ కార్యాలయాలు మంజూ రయ్యేతే దానికీ సర్దీ చేసుకునే పరిస్థితులే ఎదురుకానున్నాయి. ప్రస్తుత విద్యాసంవత్సరం నుండే ఢిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల అడ్మిషన్లు ప్రారంబి స్తే వాటికీ అనువైన భవనాలు కనిపించడంలేదు. ఆమనగల్లు బస్టాండ్ ఉన్నత పాఠశాల సైతం భవన కొరతతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు పట్టించుకుని ఆమన గల్లు మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల భవనాల ఆవశ్యకతను గుర్తించి దాని కొరత తీర్చాలని ప్రజలు వేడుకుంటున్నారు.



భవనం పటిష్టత దెబ్బతినడంతో ఎత్తివేసిన బీసి వసతి గృహం

## ఫోర్జరీ పత్రాలతో గ్రామ కంఠం భూమి అక్రమ రిజిస్ట్రేషన్

**-రిజిస్ట్రార్ సహా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు**

**మొయినాబాద్, జూలై 27 ప్రభాతవార్త:**

నజీబ్‌నగర్ గ్రామానికి చెందిన సోమ మల్లేష్ అనే వ్యక్తి కాశీంబోలి గ్రామ పంచాయతీ సర్పంచ్ గంగాపురం మహేందర్‌రెడ్డి, కార్యదర్శి మహేశ్వర్‌ల సంతకం ఫోర్జరీ చేసి, స్టాంపులు వేసి నగరంలోని ఒక వ్యక్తికి గ్రామ కంఠం భూమిని విక్రయించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ మోసంపై గ్రామ సర్పంచ్, కార్యదర్శులు మొయి నాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. నజీబ్ నగర్‌కు చెందిన సోమ మల్లేష్ సమర్పించిన పత్రాలను పూర్తిగా పరిశీలించకుండా రిజిస్ట్రేషన్ చేసిన చేవెళ్ల సబ్ రిజిస్ట్రార్‌పై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో వారు పేర్కొన్నారు. అలాగే ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీ సర్పంచ్, కార్యదర్శిల సంతకం ఫోర్జరీ చేసి, స్టాంపులు వేసి ఏకంగా 302 గజాల స్థలానికి ఎన్‌ఓసి సృష్టించి చేవెళ్ల సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్‌లో గత మూడు రోజుల కింద రిజిస్ట్రేషన్ చేయించి అదే రోజు నగరంలోని జియా గూడకు చెందిన మరో వ్యక్తికి గ్రామ కంఠం భూమి 302 గజాలను మల్లేష్ అమ్మి వేశా డు. కాశీంబోలి పంచాయతీకి అనుబంధమైన నజీబ్‌నగర్ గ్రామంలో ఉన్నటువంటి గ్రామ కంఠం స్థలంలో అదే గ్రామానికి చెందిన సోమ మల్లేష్ తండ్రి జంగయ్యకు 90 గజాల స్థలంలో ఇల్లు ఉంది. ఇంతకు మునుపు ఆ ఇంటికి, ఆ స్థలానికి గ్రామ పంచాయతీ నుంచి 90 గజాలకు ఇంటి నెంబర్ కూడా ఉంది. అయితే సోమ మల్లేష్ ఈ నెల 24వ తేదీన ఆయన ఇంటి స్థలంలో ఉన్న ఇల్లు కూలిపోయిందని, మిగతా స్థలం కోసం ఇల్లు కట్టుకోవడానికి ఇంటి అనుమతులు కావాలని పంచాయతీకి దరఖాస్తు చేసుకున్నట్లు పేపర్లను సృష్టించాడు. దానికి ఆయనకు ఉన్నటువంటి 90 గజాల నుంచి 302 గజాల కు పెంచుకున్నాడు. గత నాలుగేళ్లగా ఈ గ్రామ పంచాయతీకి కార్యదర్శిగా విధులు నిర్వ హిస్తున్న మహేశ్వర్ సంతకాన్ని, లెటర్ ప్యాడ్‌ను ఫోర్జరీ చేసి, గ్రామ పంచాయతీ తీర్మా నం కూడా చేసినట్లు, ఈ స్థలాన్ని తనకు అప్పజెప్పినట్లు మల్లేష్ ఎన్‌ఓసిని సృష్టించాడు. ఈ నెల 24వ తేదీన చేవెళ్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆ స్థలాన్ని రిజిస్టర్ చేయిం చుకుని తిరిగి అదే రోజు నగరంలోని జియాగూడకు చెందిన వ్యక్తికి అమ్మాడు. ఈ మేరకు అధికారులు, పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఫోర్జరీ చేసిన మల్లేష్‌పైనా, పత్రాలు పరిశీలించకుండా రిజిస్ట్రేషన్ చేసిన చేవెళ్ల సబ్ రిజి స్ట్రార్ విష్ణుగౌడ్‌పైనా చర్యలు తీసుకోవాలని కోరారు. తప్పుడు పత్రాలతో చేసిన రిజి స్ట్రేషన్‌ను రద్దు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## తీజ్ పండుగలో మంత్రి మల్లారెడ్డి



నాగిశెట్టిపల్లి తండలో తీజ్‌పండుగలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న తదితరులు

**శామీర్‌పేట, జూలై 27, ప్రభాతవార్త**

నాగిశెట్టిపల్లి తండలో జరిగిన తీజ్ పండుగలో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని నాగిశెట్టిపల్లితండలో గిరిజనులతో కలిసి తీజ్ పండు గ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి వారితో నృత్యంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తండలాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని, పలు తండాలను గ్రామపంచాయతీలుగ ఏర్పాటు చేసిందని అన్నారు. గిరిజనులు తీజ్‌పండుగను సంతోషంగ జరుపుకోవటం వారితో పాల్గొనటం సంతోషంగ ఉందన్నారు. వరినా రుతో జరిగిన పూజా కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో నాగిశెట్టిపల్లి గ్రామ సర్పంచు కృపాకర్‌రెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకు లు జి.హరిమోహన్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జి.మల్లే శ్‌గౌడ్, మేడ్చల్ ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, ఉపసర్పంచు శంకర్‌నాయక్, వైస్‌చైర్మన్ ఐలయ్యయాదవ్, కృష్ణ, పలువురు వార్డు సభ్యులు,బిఆర్ఎస్ నాయకులు, గిరిజన మహిళలు, పలువురు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇంకా పల్లకీ మోసే బోయిలమేనా?

**-మూడు పార్టీలూ తమకే టిక్కెట్లు ఇవ్వాలి -బీసీ కులాల అల్టిమేటమ్ -మమ్మల్ని విస్మరిస్తే తిరస్కరిస్తాం : రాజ్‌కుమార్**



**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

బీసీలు పల్లకీ మోసే బోయిలుగా మిగలాల్సిందేనా.. జనాభాలో 65 శాతం ఉన్నా రాజ్యాధికారం అందనిద్రాక్షగానే మిగుల్చుతారా.. ఇకపై ఉపేక్షించే ప్రసక్తే లేదంటూ వెనకబడిన కులాల నేతలు స్పష్టం చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు కే.రాజ్‌కుమార్ నాయకత్వంలో బీసీ కులాల నేతలు మధులత (వైస్ ఎంపీపీ), సయ్యద్ షుకూర్, జ్యోతి, బాబాగౌడ్, వడ్డె శ్రీనివాస్, పరమేష్, శ్రవణ్, లక్ష్మణ్, రాము, బస్వరాజ్, వెంకట్, అనిత, నర్సిమ్మ, విజయలక్ష్మీ, నరేందర్, లక్ష్మణ్‌చారీ, రాధాకృష్ణ తదితరులు మాట్లాడారు. తాండూరులో రాజకీయ స్వార్థం కోసం కొంతమంది నేతలు పార్టీలు మారుతున్నారని రాజ్‌కుమార్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో 60 ఏండ్లుగా బీసీలలో ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన మాణిక్‌రావు కుటుం బీకులకే టిక్కెట్లు ఇచ్చిన అధిష్టానం ఈసారి కూడా వారికే ఇవ్వాలని డిమాం డ్ చేశారు. మొన్నటి వరకు పెద్ద పెద్ద పదవులు అనుభవించిన నేతలు అధికార పార్టీలో టిక్కెట్ రాదని తెలిసి కాంగ్రెస్, బీజేపీల వైపు కన్నేశారని అన్నారు. కాంగ్రెస్‌లో రమేష్ మహారాజ్, బీజేపీలో యు.రమేష్‌కుమార్‌కే టిక్కెట్లు ఇవ్వాలని, బీఆర్ఎస్‌లో కూడా బీసీలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీ అభ్యర్థులను కాదని రెడ్లకు టిక్కెట్లు ఇస్తే తమ సత్తా ఏమిటో చూపి స్తామని హెచ్చరించారు. బీసీ లీడర్లు కూడా ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన తరుణం ఆసన్నమైందని గుర్తు చేశారు. ప్రాధాన్యత ఇవ్వని పార్టీలకు బుద్ది చెబుతామని ఆయన కోరారు. పార్లమెంటు నియోజకవర్గానికి రెండు సీట్లు కాదని, జిల్లాలో రెండు సీట్ల చొప్పున తమకు కేటాయించాలని కాంగ్రెస్ అధి ష్టానానికి డిమాండ్ చేశారు. తాండూరుతో పాటు పరిగి కూడా బీసీలకు ఇ వ్వాలన్నారు. బీఆర్ఎస్, బీజేపీ కూడా తాండూరు, పరిగి స్థానాలను బీసీల కు కేటాయించాలని రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో 90 శాతం బీసీ యువకులే ప్రాణ త్యాగాలు చేశారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ దళితులను సీఎం చేస్తామని మాట తప్పారని వాపోయారు. జనా భాలో కేవలం 5 శాతం కూడా లేని రెడ్లు సగానికి పైగా ఎమ్మెల్యేలు ఉంటే ఒక శాతం కూడా లేని వెలమల సంఖ్య పెరిగిపోతుంటే బీసీలు మాత్రం పల్లకీ మోసే బోయిలుగా మిగిలిపోయామని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీలూ తమను విస్మరిస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వం బీసీ బంధు పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్‌రూము ఇండ్ల కేటాయింపులో జనాభా ప్రకారం కేటాయించాలని వివరించారు.

## పార్టీ విజయానికి కృషి చేయాలి : వీర్లపల్లి శంకర్



పార్టీలో చేరుతున్నవారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వీర్లపల్లి శంకర్.

**షాద్‌నగర్, జూలై 27, (ప్రభాతవార్త) :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ కార్యకర్తలకు సూచించారు. గురువారం ఉదయం కొందురునగ మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి గ్రా మానికి చెందిన సుమారు 100 మంది నాయకులు, కార్యకర్తలు షాద్‌నగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆధ్వర్యం లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి వీర్లపల్లి శంకర్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని, కేసీఆర్ ప్రభుత్వానికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని, ప్రతి కార్యకర్త రాబోయే సమరానికి సిద్ధం కావాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలన్నారు. పార్టీ లో పాత కొత్త అనే తేడా లేదని అందరు సమానమేనని, పార్టీ అభివృద్ధికి, అభ్యున్నతికి కృషి చేసే ప్రతి కార్యకర్తకు, నాయకులకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో పార్టీకి పూర్వ వైభవం తేవడామే మన లక్ష్యమని ఆ లక్ష్యం దిశగా ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రె స్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, సీనియర్ నాయకుడు పురుషోత్తంరెడ్డి, బోరిగ నరేందర్, నర్సింలు మదిరాజ్, వెంకటేష్‌గౌడ్, బుద్దోల్ మల్లేష్‌గౌడ్, రఘు, పుర్ర రమేష్, బోయ కృష్ణ, లొగ్గిల నర్సింలు, బోరిగ యాదయ్య, మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గూడెం వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మగూడలో పారిన చెరువు అలుగు నీరు

**మేడ్చల్, జూలై 27. ప్రభాతవార్త :**

గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధి మైసమ్మగూడలోని కోమటి చెరు వు నిండి పారిన అలుగు తీవ్రతరం కావడంతో గురువారం ఉదయం ఆ నీరు గ్రామంలోని రోడ్ల వెంబడి పారింది.దీంతో కాలనీలోని ప్రజ లకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి, ఈ గ్రామంలో హాస్టల్లు అధికంగా ఉండటంతో విద్యార్థులు సమస్యలు ఎదుర్కొన్నారు. భవణాలలోకి నీరు వచ్చి చేరడంతో మున్సిపల్ ఆద్వర్యంలో పలు హాస్టళ్లలోని విద్యార్థులను ఇతర ప్రాంతాలకు వాహనాల్లో తరలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాముల, కౌన్సిలర్ పెంట య్య, మల్లికార్జున్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



మైసమ్మగూడలో పారుతున్న చెరువు అలుగు నీరు

## రేవంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**-లక్ష్యంతో పనిచేస్తే విజయం తథ్యం**

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాంమోహన్‌రెడ్డి**

**కొడంగల్,జులై 27ప్రభాతవార్త**

త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కొడంగల్ నుంచి టీపీసీసీ అధ్యక్షు లు ఎనుముల రేవంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి రాష్ట్రంలోనే కొడం గల్ రికార్డును నెలకొల్పాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,పరిగి మాజీ ఎమ్మెల్యే టి.రాంమోహన్‌రెడ్డి అన్నారు.గురువారం ఆయన కొడంగల్‌లో రేవంత్‌రెడ్డి స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసి న సమావేశంలో ప్రణాళికా బద్దంగా బూత్‌ను కొలమానంగా తీసుకొని బూత్ స్థాయి కమిటీల నియామకంపై పలు సూచనలు సలహాలు చేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతు ఇటీవలే కర్నాటకలో నాయకులు,కార్యకర్తల సమిష్టి ఫలితంగా ఎన్నికల్లో పార్టీ ఘనవిజయం సాధించిందని,అదే స్పూర్తి తో తెలంగాణాలోను,ప్రధానంగా వికారాబాద్ జిల్లాలోని నాలుగు అసెంబ్లీ స్థానాల్లోను విజయఢంకా మోగించడం ఖాయమని జోస్యం చెప్పా రు.రాష్ట్రంలో ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని సర్వేలు కూడ స్పష్టం చేస్తున్నాయని చెప్పుకొచ్చారు.ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడంతో ఎలాంటి అలసత్వం లేకుండా బూత్ లెవల్ ఏజెంట్‌ల నియామకంతో మొదలుకొని బూత్ కమిటీల ఏర్పాటుకు సమిష్టిగా కృషి చేయాలన్నారు.అలాగే ఓటర్ల జాబితా,ఓటర్ మాపింగ్ తదితర అంశాల పై విపులంగా వివరిస్తు ప్రతి ఓటరును కలుస్తు బీఆర్ఎస్ ప్రభుత్వ మోసాల పై ప్రజలకు వివరించాలన్నారు.అంతేగాక టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ప్రకటించిన రూ.2లక్షల ఏక కాలంలో రుణమాఫీ,రూ.5లక్షలతో ఇంటి నిర్మా ణం,యువతకు నిరుద్యోగ బృతి,వృద్దులకు రూ.4వేల పింఛన్,2లక్షల ఉద్యో గాలు,రైతులకు గిట్టుబాటు ధర,అసైన్‌మెంట్ భూముల చట్టంతో పాటు కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం ప్రకటించిన రైతు డిక్లరేషన్,యూత్ డిక్లరేషన్ లపై ప్రజలకు వివరించాలన్నారు.అనంతరం బూత్ లెవల్ కమిటీ నియామ కాలకు సంభందించిన పత్రాలను మండల పార్టీ అధ్యక్షులకు అందజేశారు. సమావేశంలో పీసీసీ ప్రతినిధులు ఎండీ.యుసుఫ్,వార్ల విజయ్‌కుమార్, మద్దూర్ జడ్పీటీసీ రఘుపతిరెడ్డి,కొడంగల్, బొంరాస్‌పేట్, కోస్గీ,మద్దూర్, దుద్యాల మండలాల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్,నర్సిములుగౌడ్, శేఖర్,రఘు,విజయ్‌లతో పాటు నాయకులు వెంట్రాములుగౌడ్, జయక్రిష్ణ, నాగులపల్లి నరేందర్, అశ్వాక్, అసీఫ్‌ఖాన్, శంకర్‌నాయక్, తార్యానాయక్, దాము,బాబయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.



నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు రాంమోహన్‌రెడ్డి

## అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు

**కీసర,జులై27,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కీసర గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తామని ఆర్‌డిఓ రాజేష్‌కుమార్ తెలిపారు.గురువారం మండల కేంద్రమైన కీసర రైతువేదిక వద్ద డబుల్ బెడ్‌రూం ఇండ్ల కోసం లాటరీ పద్దతిలో డబుల్ బెడ్‌రూ ఇండ్ల కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.మండల కేంద్రమైన కీసరలో 48 డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించారు.కాగా ధరఖాస్తులు వందల సంఖ్యలో రాగా అందు లో నుండి 219 మందిని మొదట ఎంపిక చేయగా తరువాత అందులో నుండి 95 మం దిని ఇండ్లు లేని వారిని అధికారులు గుర్తించి లిస్టును లబ్దిదారులను ఎంపిక చేశారు.కాగా రాత్రికి రాత్రికి మరో 7 మంది పేర్లు చేర్చడంతో లబ్దిదారులు ఆందోళనకు దిగారు.వీటిలో ఎస్సీలకు 24,,బిసిలకు 19,మైనార్టీలకు 3,వికలాంగులకు 2 చొప్పున లబ్దిదారులను ఎంపిక చేసి నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆర్‌డిఓ మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూం ఇండ్ల ఎంపికలో పైరవీలు కాని,సిఫారసులు కాని లేవని,అర్హులైన జాబి తా లిస్టును బహిరంగంగా లాటరీ తీసి లబ్దిదారులను ఎంపిక చేశామన్నారు.ఇండ్లు లేని ని రుపేదలను గుర్తించి మరో విడతలో అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గౌరి వత్సల,సర్పంచ్ నాయకపు మాధురి,వైస్ ఎంపిపి సత్తిరెడ్డి,ఎంపిటిసి తటాకం నారాయ ణశర్మ,ఉపసర్పంచ్ తటాకం లక్ష్మణ్‌శర్మ,మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి,నాయకులు బెలిదే రమేష్‌గుప్తా,పంచాయతీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కీసరలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల నియామక పత్రాలను అందజేస్తున్న రెవెన్యూ అధికారులు

## ఎమ్మార్పిఎస్,ఎంఎస్ఎఫ్ సంఘాల సమావేశం



**తలకొండపల్లి జులై27,ప్రభాతవార్త :**
ఆగస్టు 2న రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో నిర్వహించే సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని పలువురు ఎమ్మార్పిఎస్,ఎంఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.గురువారం తలకొండపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్,ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ జిల్లా కో కన్వీనర్ పోతుగంటి కృష్ణ మాదిగ మాట్లాడుతూ...ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ల ఎబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 2న మహేశ్వరంలో సన్నాహక సదస్సు సభ జరగనుంది ఈ సభకు మందకృష్ణ మాదిగ హాజరుకానున్నారని కావున అన్ని జిల్లాల నుండి పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ఎంఎస్ఎఫ్ జిల్లా కో కన్వీనర్‌గా ఎన్నికైన పోతుగంటి శ్రీకాంత్ మాదిగను శాలువాత సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పిఎస్ అద్యక్షుడు కిరన్ పూలే,ఎంఎస్ఎఫ్ జిల్లా కో కన్వీనర్ శ్రీకాంత్,ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు పెరుమాండ్ల నారాయణ ,ఎంఎస్ఎఫ్ మాజీ మండల అధ్యక్షుడు పోతుగంటి శేఖర్,పెరుమాండ్ల శ్రీనివాస్,జంగయ్య,పేరుమాండ్ల మహేష్,శివరాజు,పెరుమాండ్ల మహేష్,పెరుమాండ్ల కిరణ్, కృష్ణ, సురేష్,జగన్ ,వంశీ,కుమార్, మహేష్,రవి,బన్నీ, మల్లేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## గట్టుఇప్పలపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలి



రాజీనామా పత్రాన్ని ఎంపిడివోకు అందజేస్తున్న సర్పంచ్

**తలకొండపల్లి జులై27,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని సర్పంచ్ జోలం జయమ్మ వెంకటయ్య సర్పంచ్ పదవికి రాజీనామా చేసి తలకొండపల్లి ఎంపిడివో శ్రీకాంత్‌కి రాజీనామా పత్రం గట్టుఇప్పలపల్లి గ్రామపంచాయతీలో అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపివో ,కార్యదర్శ బాలరాజ్,బిఆర్ఎస్ తలకొండపల్లి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,రైతు సామాన్వయ సమితి కో ఆర్డినేటర్ సోప్పరి శ్రీనివాస్,బిఆర్ఎస్ నాయకులు ఎదుల రాజు,జంగయ్య,మండల్ కృష్ణయ్య,శరత్ చంద్ర శర్మ,మచ్చేందర్,అనంతరాములు,జక్కుల మ ల్లేష్,సాయిబాబా,పురుషోత్తం ,విజేందర్, యాదయ్య, మల్లేష్,కొండల్,నర్సింహా,శశిపాల్ రెడ్డి,తులసిరామ్, సాధిక్,కృష్ణాజీ, నరహరి,జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి జులై27,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన సంతోష మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబానికి 3వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత జ్యోతయ్య,సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ యాదవ్,డాక్టర్ రమేష్,దశరథ,వెంకటేష్ యాదవ్,జంగయ్య,శ్రీరాములు,రాజు,తదితరులు పాల్గొన్నారు.
**చుక్కాపూర్ గ్రామంలో :** మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన కావలి అంజయ్య మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ దాసరి కిష్టమ్మ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.3వేలు సర్పంచ్ ఒక వెయ్యి మొత్తం రూ.4వేలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కుమారుడు కృష్ణ,మాజీ ఎంపిటిసి దాసరి యాదయ్య, కడారి పర్వతాలు,కావాలి రామచంద్రయ్య,కావలి కిష్టమ్మ,తదితరులు పాల్గొన్నారు.
**ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో :** మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన లక్నమోని అంజయ్య మరణించడంతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 5వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ తాహెర్,మాజీ వార్డు మెంబర్ రాములు,కృష్ణయ్య, యాదయ్య,శ్రీశైలం,కృష్ణయ్య,కిష్టమ్మ,ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల పితామహుడు సాహు మహరాజ్



రిజర్వేషన్‌ల డేలో పాల్గొన్న నేతలు

**మొయినాబాద్, జులై 27 ప్రభాతవార్త:**
దేశంలోనే తొలిసారి రిజర్వేషన్లు అమలు చేసిన పితామహుడు సాహు మహరాజ్ అని బిఎస్పీ మండల అధ్యక్షుడు జీనుకుంట కాశీవిశ్వనాథ్ అన్నారు. మొయినాబాద్ మండలంలో గురువారం రిజర్వేషన్ల డే వేడుకలను ఆయన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మునిమనవడు సాహు మహారాజ్ రిజర్వేషన్ల డే ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. దేశంలో బహుజన జాతులకు అండగా నిలబడి ప్రతి ఒక్కరికి ఫలాలు, సమాన వాడగా ఉండాలని సాహు మహరాజ్ తొలిసారిగా దేశంలో ఆయన రాజ్యంలో రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన పితామహుడు అని కొనియాడారు. ఆయన రాజుగా ఉన్నప్పుడు 1902 జులై 26న రిజర్వేషన్లు ప్రవేశపెట్టారని అన్నారు. కొందరు అగ్రకుల పెత్తనంలో బహుజనులు ఇబ్బందులు పడ్డారని, అది తాను ప్రత్యక్షంగా చూడడం వల్ల రిజర్వేషన్లను సాహు మహారాజ్ అమలు చేశారని ఆయన పేర్కొన్నారు.

## రావిర్యాల వాగును పరిశీలించిన డిసిపి

**జిల్లెడు చౌదరిగూడ, జులై 27,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలో కురుస్తున్న వర్షానికి పారుతున్న రావిర్యాల వాగును డిసిపి నారాయణరెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుట్టుపక్కల గల గ్రామస్తులు వాగు పారే సమయంలో వాగు దాటకూడదని తెలిపారు. సంబంధిత అధికారులు, పోలీసులు పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వాగు దగ్గర ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. అంతకు ముందు ఎంపిడిఓ మహేష్‌బాబు,తహసీల్దారు విజయ్‌కుమార్,ఎంపిఓ విజయ్‌కుమార్‌పాల్‌లతో పాటు పంచాయితీ కార్యదర్శులు రావిర్యాల వాగును సందర్శించారు.వాగు వద్ద ప్రమాద సూచికలుఏర్పాటు చేశారు.



రావిర్యాల వాగును పరిశీలిస్తున్న డిసిపి నారాయణరెడ్డి



చంద్రధన గ్రామంలో వర్షానికి కూలిన ఇల్లు



కలకొండలో కూలిన ఇల్లు



వర్షానికి కూలిన ఇండ్లను పరిశీలిస్తున్న జడ్పీటిసి దశరథ్ నాయక్



ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో భారీ వర్షాల నేపథ్యంలో సహాయక చర్యలు చేపడుతున్న డిజాస్టర్ రెస్పాన్స్ టీం



శిథిలావస్థలో ఉన్న ఇంటిని పరిశీలిస్తున్న ఎంపిడివో విజయలక్ష్మి

# భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

**తలకొండపల్లి మండలంలో..**

**తలకొండపల్లి జులై27,ప్రభాతవార్త :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండల పరిధిలోని చంద్రధన గ్రామపంచాయతీలోని ఎస్సీ కాలనీకి చెందిన మేకల పోషయ్య బైండ్ల రమేష్,సొల్లు మల్లయ్య,ఇండ్లు వర్షానికి కూలిపోయాయి.దీంతో గురువారం మండల ఎంపిఓ రఘు, సర్పంచ్ బక్కి కుమార్,సెక్రటరీ ప్రవీణ్ కుమార్‌తో కలిసి పరిశీలించారు.గత నాలుగు సంవత్సరాల నుండి ఇండ్లు కూలిపోతున్న ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందలేదని ఈసారైనా ఆర్థిక సాయం అందించాలని గ్రామస్థులు కోరారు.అదే విధంగా కూలిపోయిన ఇండ్ల బాధితులకు డబల్ బెడ్ రూమ్ స్కీం కింద నూతన ఇండ్లను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎమ్మెల్యేను సర్పంచ్ కోరారు.

**మాడ్గుల మండలంలో...**

**మాడ్గుల,జులై27,ప్రభాతవార్త:-** గత వారం రోజులుగా కురుస్తున్న వర్షలకు మాడ్గుల మండలంలోని కలకొండ గ్రామంలో మూడు మట్టిమిద్దలు కులినట్లు సర్పంచ్ గోరె రవిందర్‌రెడ్డి తెలిపిపారు.గ్రామంలోని పసునూరి వెంకటచారి,మేకల కోటమ్మ,మేకల ఈశ్వర్‌లపై ఇల్లు కూలినట్లు తెలిపారు.అయితే ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు.ఇల్లు కూలిపోవడంతో వెంకటచారి కుటుంబీకులు కనకదుర్గ ఆలయం ఎదురుగా ఉన్న ధర్మశాలలో తలదాచుకుంటున్నారు.ఇల్లు కూలిన బాదితులు తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నాయి.

**కడ్తాల్ మండలంలో..**

**కడ్తాల్,జులై 27 ప్రభాతవార్త :** గత కొంతకాలంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి కడ్తాల్ మండలంలోని సలార్పూర్ గ్రామ పంచాయతీలో కర్రె సిలారి ఇల్లు కూలిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వెంటనే కూలిపోయిన సిలారి ఇంటిని పరిశీలించారు. అనంతరం ఇల్లు కూలిపోయి బాధపడుతున్న సిలారీ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం ప్రభుత్వం నుంచి సినారీ కుటుంబానికి తప్పకుండా డబుల్ బెడ్‌రూం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిటిసి ప్రియ రమేష్, వార్డు సభ్యులు చందు, నాయకులు నాగప్ప కుమార్, జైపాల్,నవీన్, గోపాల్, హైదర్, రాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో...**

**జిల్లెడు చౌదరిగూడ, జులై 27,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో కురుస్తున్న వర్షానికి తడిచి ఇళ్లు కుప్పకూలిపోయాయి. గత రెండు రోజుల కిందట మండలంలోని వేపకుచ్చతాండాల్లో ఒ ఇళ్లు కూలిపోయింది. గురువారం మండలంలోని ఎదిర, వీరన్నపేట, పెద్ద ఎల్కిచర్ల, పద్మారం, ఇంద్రానగర్ గ్రామాల్లో ఎనిమిది ఇళ్లు కూలిపోయినట్లు అధికారులు తెలిపారు. ఇంట్లో నివాసం ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు వారు పెర్కోన్నారు.

**ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో**

**ఇబ్రహీంపట్నం, జులై 27, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో భారీ వర్షాల నేపథ్యంలో సహాయక చర్యలపై మున్సిపల్ కమీషనర్ డిజాస్టర్ రెస్పాన్స్ టీంను ఏర్పాటు చేశారు.మున్సిపాలిటీలోని కూలిన ఇండ్లు, వృక్షాలను తొలగించారు.మున్సిపాలిటీలో అక్కడక్కడ భారీ వర్షాలతో చేరిన వర్షపు నీటిని తొలగించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండ తక్షణ సహాక చర్యలు చేపడుతున్నారు.భారీ వర్షాల నేపథ్యంలో మున్సిపాలిటీలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అదేవిదంగా చెరువులు,వాగులు,కాలువల వద్దకు పోకుండ ప్రజలు జాగ్రత్తగా తీసుకొవాలని కమీషనర్ రవీందర్ సాగర్ సూచించారు.

**యాచారం మండలంలో...**

**యాచారం, జులై 27 ప్రభాతవార్త :** గత కొద్ది రోజుల నుండి ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఎంపిడివో విజయలక్ష్మి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని తమ్మలోని గూడ గ్రామంలో పర్యటించి పాత ఇళ్లు, శిథిలావస్థకు చేరిన భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని చెరువులు, కుంటలు, వాగులు, కాలువలు ఉదృతంగా ప్రవహిస్తున్నాయన్నారు. ఇలాంటి సమయంలో ప్రజలు ప్రమాదకరంగా ప్రవహించే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని సూచించారు. అదే విధంగా పాత భవనాలు, పడిపోయే స్థితిలో ఉన్న ఇళ్లల్లో, చెట్ల కింద ఎవరూ ఉండవద్దని సూచించారు. ముఖ్యంగా వ్యవసాయ పనులు ప్రారంభం అయినందున రైతులు తమ పొలాల్లో వర్షం కురుస్తున్న సమయంలో విద్యుత్ మోటార్ల వద్దకు వెళ్లి స్టార్టర్లు స్విచ్ ఆన్, ఆఫ్ చేయవద్దన్నారు. రోడ్ల వెంట ఉన్న విద్యుత్ స్తంభాలు పట్టుకుంటే విద్యుత్ షాక్ వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. అనంతరం గ్రామపంచాయితీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి మొక్కలు పంపిణీ చేశారు. మొక్కలు నాటేందుకు గుంతలు తీయాలని ఉపాధి హామీ కూలీలకు సూచించారు.

# వాగుదాటేదెట్లా...ఊరు చేరేదెట్లా

-ఉధృతంగా ప్రవహిస్తున్న సుద్దపల్లి,అన్నెబోయిన్‌పల్లి వాగు
-10గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయం
-ఇప్పటికే పలు ప్రమాదాలు
-ఎంపి,ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం శూన్యం

**మాడ్గుల,జులై27,ప్రభాతవార్త:-**
వర్షలు కురిసిన ప్రతి సారి సుద్దపల్లి,అన్నెబోయిన్‌పల్లి గ్రామాల వాగులు ఉధృతంగా ప్రవహిస్తోంది.మాడ్గుల మండలంలోని ఆర్కపల్లి,పల్గుతాండ,జర్పుల తాండ, నర్సంపల్లి,అందుగుల,అంతంపేట,కుభ్యతాండ,అసిరెడ్డిపల్లితో పాటు పలు గ్రామాల ప్రజలు నిత్యం హైదరాబాద్,నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రాలకు వ్యాపార,ఉద్యోగ,కూలీ పనులకు తమ సొంత వాహణల ద్వారా రహణ కొనసాగిస్తుంటారు.వర్షం పడిందంటేచాలు గుండెల్లో రైలు పరిగెతూనే ఉంటాయి.రాత్రి వేలలో వాగు వద్దకు వచ్చి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వాగు దాటాల్సి వస్తుంది.ఈ వాగుపై అధికారులు గతంలో సీసీరోడ్లు నిర్మాణంతో సరిపెట్టారు.వర్షలు కురిసినప్పుడు భారిగా వారుద నీరు ప్రవహించడంతో ఆగ్రామాలకు రాకపోకులు బంద్ అవుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంతో సుద్దపల్లి వాగులులో పలు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి.ఆర్కపల్లి గ్రామానికి చెందిన ఆకుతోట నర్సిహగుప్త తన బందులతో కలసి హైదరాబాద్ నుండి ఆర్కపల్లికి తన ఇనోవా కారులో వస్తుండగా వాగు పక్కన ఉన్న మిషన్ భగీరధ పైపులైన్‌కు కారు చిక్కుకుని కారు ఆగింది.వెంటనే గ్రామస్థులకు సమాచారం ఇవ్వడంతో ట్రాక్టర్ సహాకారంతో కారును బయటకు తీశారు.అది మరవక ముందే మరో ప్రమాదం చింతపల్లి మండలం గడియా గౌరారం గ్రామానికి చెందిన మాచర్ల నగేష్ ఆర్కపల్లిలో తన పని ముగించుకుని తిరుగు ప్రయాణంలోతన ఇండికా కారు వాగు ఉధృతి లో కారు కొటుకొకుపోయి భగీరథ పైపులకు చిక్కింది.దీంతో కారు ఇంజన్‌లోకి నీరుపోయి పాడైయింది.నగేష్ అరుపుకు సమీపంలోని అసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన శవ్వ గణేష్‌రెడ్డి అందించిన తాడు సహాకారంతో భయటపడారు.అలాగే ఆర్కపలిలో విద్యుత్‌శాఖలో విధులు నిర్వహిస్తున్న దేవదాస్ తన బైక్‌పై నుండి పడి వారుధ ప్రవహనికి కొట్టుకుపోయి పైపుల సహాకారంతో బయటపడ్డారు.బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఇట్టుక వ్యాపారి శ్రీను తన ట్రాక్టర్‌తో వాగు దాటుతుండగా నీటి ప్రవహానికి ట్రాక్టర్ బోల్తాపడింది.ఆర్కపల్లి గ్రామానికి చెందిన దండు తిర్పతయ్య తన వాగు దాటుతుండగా బైక్ కిందపడి కొట్టుకుపోయి పైపుల సహాకారంతో బయట పడారు.ఈ వాగుపై ఇలాంటి సంఘటనలు ఎన్నో ఉన్నాయి.ఈలాంటి సంఘటనలు జరకుండా ప్రజాపతినిధులు,అధికారుల చోరువ చూపాలని ఆయా గ్రామాల ప్రజలు కొరుతున్నారు.



వాగును పరిశీలిస్తున్న వైవిగౌడ్

**ఎంపి,ఎమ్మెల్యే దృష్టికి తీసుకెలిన ప్రయోజనం లేదు**
**: యాచారం వెంకటేశ్వర్లు గౌడ్,సర్పంచ్ సుద్దపల్లి**

సుద్దపల్లి వాగు పై బ్రిడ్జి నిర్మాణం కొసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు రాములు,కల్వకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్‌యాదవ్,జిల్లా మంత్రి సబిత ఇంద్రరెడ్డి,జిల్లా పరిషత్ చైర్మెన్ అనితరెడ్డి, మహబుబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలకు పలుమార్లు కలసి నిధులు మంజూరు చేయాలని కొరిన ఫలితం లేకుండా పోయింది.వర్షకాలం వస్తే ప్రయానికులు ప్రాణాలు అరిచేతులో పెట్టుకుని ప్రయాణం చేయాల్సివస్తుంది. గురువారం వాగు పరిశీలించి వాహణదారులు వాగు దాటకుండా చూశాము, వాహణదారులకు పోలీస్ సహాకారం అందిచడం అభినందనియం.

# పేదోడి గూడు కూలిపోతుంటే గుండె తరుక్కుపోతుంది : వీర్లపల్లి శంకర్



ఇండ్లు కోల్పోయిన బాధితులకు నిత్యావసర వస్తువలు, నగదును అందజేస్తున్న వీర్లపల్లి శంకర్, తదితరులు.

**షాద్‌నగర్, జులై 27, (ప్రభాతవార్త) :** అకాల వర్షాలు గత వారం రోజులుగా అతలాకుతలం చేస్తున్నాయి. ఈ వర్షాలకు పేదోడి గూడు కూలిపోయి నిలువ నీడ లేకుండా దీనావస్థ స్థితిలోకి ఉండటం చూస్తే తన గుండె తరుక్కుపోతుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండలంలోని కందివనం, మొగిలిగిద్ద, దేవునిబండతండా, వెలిజర్ల తదితర గ్రామాల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ విస్తృతంగా పర్యాటించి అకాల వర్షాలకు ఇండ్లు కూలిపోయి నిరాశ్రయులైన బాధితులను పరామర్శించి వారి ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఇండ్లు కూలిపోయిన బాధితులకు 10వేలు, 25వేలు చొప్పున ఆర్థిక సహాయం, నిత్యావసర వస్తువులను అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. కందివనం గ్రామంలో వడ్డె బాలకృష్ణ కుటుంబానికి 10 వేలు, మొగిలిగిద్ద గ్రామంలో గూడెపు యాదయ్య కుటుంబానికి 10వేలు, దేవునిబండ తండాలో బాదావత్ నిల్యా, పెంటమ్మలకు రూ.25వేలు, వెలిజర్లలో మంగలి గౌతమికి రూ.25వేలు, చాకలి పావనికి రూ.10వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేసి, నిత్యావసర వస్తువులు ఇచ్చి వారికి భరోసా కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షాలకు చాలా మంది బీద ప్రజలు వారి ఇండ్లను కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరు మానవతాదృక్పదంతో ముందుకు వచ్చి నిరాశ్రయులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఇండ్లు కోల్పోయిన బాధితులను చూస్తే తన గుండె చెదిరిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కూడా స్పందించి ఇండ్లు కూలిపోయిన బాధితులను వెంటనే ఆదుకోవాలని వారికి సరియైన గూడు కల్పించాలని ఆయన కోరారు. ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు ప్రజాక్షేత్రంలోకి వచ్చి బాధితులను ఆదుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా వెలిజర్ల గ్రామంలో గ్రామ సర్పంచి మంగలి గౌతమికి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, పార్టీ నాయకులు ముబారక్, ఖదీర్, పసుల బుచ్చయ్య, అంజియాదవ్, మొగిలిగిదనద గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటి రాజు, విజయ్‌కుమార్, కొమరంబండ రాజు, రఫ్ బాయ్, రవికుమార్, వెంకటేష్, మంకాల శ్రీశైలం, శివ, బుడ్డ నర్సింహా, రాజు, శ్రీధర్, నవీన్, లింగారెడ్డిగూడ ఆశోక్, అంబటి రంజిత్, టింకూ, సలీం, అడ్డు ఖలీల్, అఖిల్, శేఖర్, సాయికుమార్, ప్రశాంత్, జంగయ్య, సింగిల్ విండో డైరెక్టర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ మొగిలి మల్లేష్,గణేష్‌గౌడ్, మహేందర్,సుదర్శన్ పి.యాదయ్య పాల్గొన్నారు.

## జెసిబితో నీటి మళ్లింపు



రోడ్డుపై నీటిని మళ్లిస్తున్న జెసిబి

**జిల్లెడు చౌదరిగూడ, జులై 27,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని జిల్లెడు గ్రామ సమీపంలో గల చెరువు నుంచి నీరు మొత్తం రోడ్డుపై పారుతుంది. రోడ్డుపై నుంచి నీరు పారడం వల్లన ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న సర్పంచ్ బాబురావు జెసిబి సహాయంతో నీటిని మరోవైపు మళ్లించారు. దీంతో వాహన దారులు రోడ్డుపై ప్రయాణం సులువుగా చేస్తున్నట్లు సర్పచ్ తెలిపారు.

## రైతులను రాజులుగా చేయడమే ప్రధాని ధ్యేయం

**షాబాద్, జులై 27, ప్రభాతవార్త :** రైతులను రాజులుగా చేయడమే ప్రధాని ధ్యేయమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు జంగారెడ్డి తెలిపారు. బుధవారం షాబాద్‌లో కిసాన్ సమృద్ధి కేంద్రాలను జాతికి అంకితం చేసిన ప్రధాని వర్చువల్ ప్రోగ్రాంను షాబాద్‌లో వీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులను రాజులుగా చేయడమే ప్రధాని ధ్యేయమన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కిరణ్, బీజేవైఎం స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, ఓబీసీమోర్చా జిల్లా కార్యదర్శి మాణయ్య, నాయకులు శ్రీశైలం, రమేష్, వినయ్, నరేష్ తదితరులు ఉన్నారు.



టీవీలో వీక్షిస్తున్న బీజేపీ నాయకులు

## పిఎం మోడీ ప్రసంగం ప్రత్యక్ష ప్రసారం



ప్రొజెక్టర్ ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న దృశ్యం

**యాచారం, జులై 27 ప్రభాతవార్త**
కృషి విజ్ఞాన కేంద్ర ం, కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ, మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రధాన మంత్రి మోదీ రాజస్థాన్ రాష్ట్రంలోని సికిర్ ప్రాంతం నుండి ఎరువుల దుకాణాలను కిసాన్ సమృద్ధి కేంద్రాలుగా జాతికి అంకితం చేయడంతో పాటు కిసాన్ సమా ్మన్ నిధి ద్వారా రైతుల ఖాతాల్లోకి నేరుగా రూ. 2 వేలు విడుదల చేసే కార్యక్రమాన్ని రైతు వేదిక వద్ద ప్రొజెక్టర్ ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని ఏర్పాటు చేశారు. రైతులు, ప్రజాప్రతినిధులు, బిజెపి నాయకులు, వ్యవసాయాధికారులు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం మోదీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం రైతు బంధు ఇచ్చి అన్నీ బంద్ చేసి రైతులను నట్టేట ముంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొప్పు సుకన్య భాష, బిజెపి నాయకులు పోరెడ్డి నర్సింహారెడ్డి, బోసుపల్లి ప్రతాప్, మర్రిపల్లి అంజయ్యయాదవ్, దయానంద్‌గౌడ్, పోరెడ్డి అర్జున్‌రెడ్డి, అశోక్‌గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జెక్క రవీందర్‌రెడ్డి, మల్లారెడ్డి, ముంత జంగయ్య, గొల్లపల్లి జంగయ్యగౌడ్, గోగికర్ రమేష్, రాయకంటి విజయ్‌కుమార్, నారిమళ్ల రమేష్, బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్, పల్లపు నరేష్, పత్తి రాజు, గౌర లక్ష్మణ్, విష్ణురెడ్డి, గొరిగె హరికిషన్, సంగెమ్ శ్రీనాథ్, సామ బాలరాజ్, అచ్చన చంద్రయ్య, బీరప్ప, గుడాల వెంకటేష్ పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన మున్సిపల్ చైర్మన్ ,కౌన్సిలర్లు

-ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సుష్మామహేందర్ రెడ్డి సూచన



**శంషాబాద్ జులై27,ప్రభాతవార్త :**
గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో జలమయమైన లోతట్టు ప్రాంతాలను శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి కౌన్సిలర్లు కోనమోల్ల భారతమ్మ,మున్సిపల్ అధికారులు,పార్టీ నాయకులు పర్యటించి పరిస్థితులను పరిశీలించారు.బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో గతవారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జనజీవనం అతలాకుతలమైంది.దీనికి తోడు మంగళవారం ,బుధవారం రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురవడంతో పలు కాలనీలు,నీట మునిగాయి.మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి,ఆర్‌బినగర్ కౌన్సిలర్ కొనమోల్ల భారతమ్మ,మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు,శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోనమోల్ల శ్రీనివాస్ ,తోకల మురళీకృష్ణ యాదవ్,ఆర్బినగర్ పోచమ్మ బస్తీ,బృందావన్ కాలనీ,కాముని చెరువు ప్రాంతాల్లో పర్యటించారు.బస్తీలలో నిలిచి ఉన్న నీటిని తమ సిబ్బందితో అప్పటికప్పుడు శుభ్రం చేయించారు.గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురుస్తున్నందున అత్యవసర పనులు ఉంటే తప్ప ప్రజలు ఇళ్లలో నుండి బయటకు రావద్దని వారు సూచించారు.పురాతనమైన ఇళ్లల్లో ఎవరు ఉండవద్దని సూచించారు.వర్షం కురిసేనత సమయంలో చెట్ల కింద ఉండరాదని విద్యుత్ స్తంబాల దగ్గరికి ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గరికి వెళ్లకూడదని వారు సూచించారు.కోనమోల్ల భారతమ్మ ఆధ్వర్యంలో ఆర్‌బినగర్‌లో జరిగిన పర్యటనలో స్థానిక నాయకులు సుదర్శన్,క్రాంతి కుమార్, భాస్కర్, అనంతయ్య, బాబు,చారి,మధు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాయీ బ్రాహ్మణులకు పేటెంట్ హక్కులను కల్పిస్తూ జీవో జారీ చేయాలి

**మొయినాబాద్, జులై 27 ప్రభాతవార్త:** నాయీ బ్రాహ్మణుల హక్కులు ఇతరులు హరించకుండా తమకు మాత్రే దక్కే విధంగా పేటెంట్ హక్కులను కల్పిస్తూ జీవో జారీ చేయాలని రంగారెడ్డి జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘం యువశక్తి అధ్యక్షుడు నరసింహనాయి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమకు అవసరమైన పేటెంట్ హక్కు జీవోను వెంటనే విడుదల చేయాలి తప్ప ప్రభుత్వం ద్వారా వచ్చే 500 కోట్ల రూపాయలు అయినా కూడా తమకు వద్దని అన్నారు. గురువారం నాడిక్కడ ఆయన మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన మాట తప్పారని ఆయన ఆరోపించారు. ప్రతి గ్రామంలో నాయీ బ్రాహ్మణుల షాపులకు వంద యూనిట్ల సబ్సిడీతో లక్ష రూపాయల చొప్పున తెలంగాణ వ్యాప్తంగా 30 వేల సెలూన్లు పెట్టిస్తానని కెసిఆర్ ఇచ్చిన మాటను మర్చిపోయారని సంఘం యువశక్తి అధ్యక్షుడు నరసింహనాయి తెలిపారు. నాయీ బ్రాహ్మణ సంఘాల భవనాల సంగతే ప్రభుత్వం మరచిపోయిందని అన్నారు. కరోనా సమయంలో నాయీ బ్రాహ్మణులు ఉపాధి లేక రోడ్డున పడ్డారని అన్నారు. నాయీ బ్రాహ్మణులకు విఘాతం కలిగించే కార్పొరేట్ సంస్థలను పెంచి పోషించవద్దని అన్నారు. అదేవిధంగా నాయీ బ్రాహ్మనులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. గతంలో ప్రభుత్వం ఏదైతే రూ.250 కోట్ల సబ్సిడీ రుణాలు ఇస్తామని చెప్పిందో,ఆ సబ్సిడీ రుణాలు అందించి నాయీ బ్రాహ్మణులను ఆదుకోవాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు. ప్రభుత్వం పెద్ద మనసు చేసుకుని ఈ సమస్యలను పరిష్కరించాలని నాయీ బ్రాహ్మణ సంఘాలు అన్నింటికి భవనాలు నిర్మించాలని కూడా కోరారు.

## మాజీ రాష్ట్రపతికి నివాళులు



మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు

**కడ్తాల్,జులై 27 ప్రభాతవార్త :** మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలను కడ్తాల్ పట్టణ కేంద్రంలో జడ్పీటిసి దశరథ్‌నాయక్, డిసిసిసి డైరెక్టర్ పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్‌గుప్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలో అబ్దుల్‌కలాం చిత్రపటానికి ప్రజాప్రతినిధులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో పుట్టి ఉన్నత శిఖరాలు అధిరోహించిన వ్యక్తి అబ్దుల్‌కలాం అని భారతదేశ గౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా తీసుకెళ్లిన మహోన్నత వ్యక్తి అబ్దుల్ కలాం అని కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జోగు వీరయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు గూడూరు లక్ష్మినరసింహారెడ్డి, సులోచన సాయిలు, భాగ్యమ్మ జంగయ్యగౌడ్, యాదయ్య,హరిచందునాయక్, తులసిరామ్ నాయక్, ఎంపిటిసిలు లచ్చిరాం నాయక్, ఉపసర్పంచ్ రామకృష్ణ, ఐక్యవేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్, మార్కెట్ కమిటి డైరెక్టర్ లాయక్ అలీ, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకలాపాలను మలుపు తిప్పడమే లక్ష్యం

**శామిర్‌పేట జులై27,ప్రభాతవార్త :** అంతర్జాతీయ ఫార్మాస్యూటికల్,బయోటెక్నాలజీ కంపెనీ అయిన వోక్హార్డ్ లిమిటెడ్ తన వ్యాపార కార్యకలాపాలను మలుపు తిప్పాలని లక్ష్యంగా పెట్టుకుంది.ఇందుకోసం ముఖ్యమైన వ్యూహాత్మక చొరవలను పరిశీలించింది.యూఎస్ బిజినెస్ పునర్నిర్మాణం,యూకేలో వ్యాక్సిన్ తయారీ కోసం సీరంతో వ్యాక్సిన్ ఒప్పందం,వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు నొవెల్ యాంటిబయాటిక్స్ రీసెర్చ్ వంటి అంశాలపై కంపెనీ దృష్టి సారించింది. 2023 నాలుగో త్రైమాసికంలో కంపెనీ ఆదాయంలో 7శాతం వై-ఓ-వై వృద్ధితో బలమైన కార్యాచరణ పనితీరును నమోదు చేయగా,ఈబిఐటిడిఏ మూడు రెట్లు పెరిగి రూ.47 కోట్లకు చేరుకుంది.తన యుఎస్ కార్యకలాపాల పునర్నిర్మాణంలో,కంపెనీ మోర్టన్ గ్రోవ్‌లోని తన ఉత్పత్తి కేంద్రాన్ని మూసేసి,సైట్‌ను కాంట్రాక్ట్ తయారీ సంస్థలకు బదిలీ చేస్తోంది.ఈ పునర్నిర్మాణం వల్ల 12 మిలియన్ డాలర్ల వార్షిక ఆదా అవుతుందని భావిస్తోంది.

